

బిసి భవన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా కేంద్రంలో బిసిలు అందరి కోసం భవనం ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీధర్‌కు బిసి సంఘం మహిళా అధ్యక్షులు డి.పద్మ యాదవ్, కార్యవర్గ కమిటీ సంఘ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు గాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వి.రమణ, గౌరవ అధ్యక్షులు ఎం.రామ, పి.వి.రమణ, పార్లమెంట్ మహిళా కార్యదర్శి, బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత, బి.సాంబశివ, జి.రాజా, పురం నాగేశ్వరరావు, రామాంజనేయులు, పి.జయరాం, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు. లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బందికి ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకులు మదన్ మోహన్, ఎర్రగుడి చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రెడ్డయ్య యాదవ్, యాగంటి పాపయ్య, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, షేక్ ఆరీఫ్, భాస్కర్‌రెడ్డి, రెడ్డెమ్మ పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయాల కతీతంగా సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి రాంప్ర సాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం సర్వసభ్య సమావేశం మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతో వెనుకబడి ఉన్న లక్కిరెడ్డిపల్లి మండలం నేడు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. మండలంలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంతో ఎంతోమంది పేదలకు ఉపాధి లభిస్తోందని ఇలాంటి పథకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపిడిఒలు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాగా పనిచేసి పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఉపాధి పథకంలో పనిచేసే వారు అవకతవకలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోవడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.4 వేల కోట్లతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఉషారాణి, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లె : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

రామాపురం: మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని శుద్ధమల గ్రామం, ఓబుల్ రెడ్డిగారిపల్లెలో రూ.20 లక్షతో తాగునీటి బోరు, పైప్ లైన్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండలంలో ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 230 బోర్డులు వేశామన్నారు.

విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి కృషి

రాయచోటి : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో మంత్రి, కలెక్టర్ శ్రీధర్‌తో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ విభిన్నప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. 243 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్‌చైర్స్ అందజేశామన్నారు.

ఉగ్రదాడులపై ఉక్కుపాదం మోపాలి

- కొవ్వొత్తులతో ప్రజాసంఘాల ర్యాలీ

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా రాయచోటిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతులకు సంతాపం తెలియజేశారు. శతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి అమానుషమని, దేశ మంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఉగ్రదాడిలో పర్యాటకులు మృతి చెందడం విచారకరమని పేర్కొన్నారు. దాడుకు పాల్పడిన ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ ఘటనను సమాజంలోని మానవతావాదులందురు తీవ్రంగా ఖండించాలని కోరారు.కేంద్రం ప్రభుత్వం ఉగ్రవాదం అరికట్టడంలో, పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కార్యక్రమంలో సహారా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, ప్రధాన కార్యదర్శి షేక్ ఆఫ్తాబ్, అన్వర్, అమానత్ అతావుల్లా, పఠాన్,రాజు రియాజ్,మైనుద్దీన్, అర్షద్, ముక్తియార్, ఆరిఫ్, ఇమ్రాన్, అజీజుర్ రెహమాన్, ఫర్హాన్, గౌస్, పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

ఉగ్ర దాడి దుర్మార్గం : వైసిపి

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడం చాల బాధాకరమని వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికీ తన సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పహల్గాం బాధితలకు కోర్టులో సంతాపం

రాయచోటి: పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులందరికీ సంతాపాన్ని రాయచోటి ఐదవ ఆదరణ జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి నేతృత్వంలో న్యాయవాదులు తెలియజేశారు. ఉదయం కోర్టు విధులను ప్రారంభించే ముందు ఉదయం 10:30 గంటలకు న్యాయమూర్తి కోర్టు హాల్లోనికి రాగానే ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల పాటు మౌనవహించి సంతాపాన్ని ప్రకటించాలని ఆయన న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తితో పాటు న్యాయవాదులందరూ కూడా రెండు నిమిషాలు మౌనం వహించి దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులైన 26 మందికి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులందరికీ కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తేజస్విని ఆయా కోర్టు హాల్స్‌లో న్యాయవాదులతో కలిసి ప్రహల్గాం బాధితులకు సంతాపాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి బాష, ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పీలేరు: పహల్గాంలో ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రదాడిని పీలేరులో న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. విధులను బహిష్కరించి పట్టణంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ నాయకులు మాట్లాడుతూ పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పర్యాటకుల ప్రాణాలను పొట్టన పెట్టుకోవడం పైశాచిక చర్యన్నారు. ఈ ఘటనను సమాజంలోని మానవతా వాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగటం బాధాకరమని పేర్కొన్నారు. ర్యాలీని స్థానిక కోర్టు ఆవరణ నుంచి నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ విగ్రహం వరకు చేశారు. కార్యక్రమం లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బిసి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు రామ స్వామిరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి షౌకత్ అలీ, న్యాయవాదులు శివకు మార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, చిన్నరెడ్డప్ప, నిరంజన్, చంద్రారెడ్డి, వెంకటేష్, జగన్మోహన్‌రెడ్డి, పివి.రమణ పాల్గొన్నారు.



రాయచోటి : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



పీలేరు : విధులు బహిష్కరించి ర్యాలీ చేస్తున్న న్యాయవాదులు



స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

19 మంది విద్యార్థులకు జాతీయ స్కాలర్‌షిప్స్

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె సమీపంలోని మిట్స్ కళాశాలలో ఎంబిఎ, ఎంసిఎ రెండవ సంవత్సరం చదువుతున్న 19 మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కోసం జాతీయ స్కాలర్‌షిప్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. రెండవ సంవత్సరం ఎంబిఎ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షలు, ఎంసిఎ చదువుతున్న 13 మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు, ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మొత్తంగా రూ.49.50 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి, వారి కెరీర్‌లలో రాణించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇది ఎంతో ఉపమోగపడుతుందని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

మత్తుపదార్థాలతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి-మదనపల్లె

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని పలువురు పేర్కొన్నారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, కెరియర్ గార్డెన్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నషా ముక్తి భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్, వెలుగు స్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కిషోర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితంలోనే కాదు కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతుందని పేర్కొన్నారు. ఉదయ్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ యువతపై మత్తు పదార్థాల ప్రభావాన్ని వివరించారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే అలవాటు నుండి బయటపడడం చాలా కష్టమని భవిష్యత్తు గురించి బాధ్యతగా ఆలోచించాలని వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల లక్ష్యాన్ని దూరం చేస్తాయని చెప్పారు. ఈరోజు మీరు తీసుకునే నిర్ణయాలు రేపటి విజయానికి బాటలు వేస్తాయని హితవు పలికారు. మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్‌రెడ్డి, కెరియర్ గైడెన్స్ సెల్ ఇన్‌ఛార్జి కెఈశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేత ప్రమాణం చేయిస్తున్న అతిథులు

ఎంఎస్‌ఎంఇల సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - కడపఅర్బన్

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ)ల సాధికారతతోనే రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ ఎంపవర్మెంట్ రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొ న్నారు. గురువారం కడప జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లాలో ఎంఎస్‌ఎంఇ, సెర్ప్ కార్యకలాపాలపై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్‌లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్.మాధవి, సి.ఆదినారాయణరెడ్డి, జెసి అదితి సింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచి పెట్టుబడి సాయం అందిస్తోందన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్‌ఎంఇ విభాగాన్ని ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి 'ఉద్యం' పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరూ ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వం నుంచి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావలన్నద ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఆ దిశగా మహిళలను యువతను జిల్లా అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల కేంద్రం కింద రూ.17,012.48 కోట్ల పెట్టుబడులతో మొత్తం 28 భారీ పరిశ్రమలు నడుస్తున్నాయని, దాదాపు 16,208 మందికి ఉపాధిని కల్పిస్తున్నాయని వివరించారు. జిల్లాలో ఎంఎస్‌ఎంఇ వివరాలను తెలియజేశారు. కొప్పర్తి పారిశ్రామికవాడను రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. కడప ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఇండస్ట్రీ లలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఇండస్ట్రీలో మ్యాన్ పవర్ అవస రం చాలా ఎక్కువగా ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, ఇండస్ట్రియల్ జిఎం చంద్‌బాషా, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, డిపిఎంలు, ఎపిడిలు, మెప్మా సిఎంఎంలు, సెర్ప్ సిబ్బంది, అధికారులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఎపిఐఐసి నుంచి సేల్ రిజిస్ట్రేషన్లు చేయించండి

సేల్ రిజిస్ట్రేషన్ల సమయంలో ఎపిఐఐసి నుంచి ఎదురవుతున్న సమ స్యలను పరిష్కరించాలని మైదుకూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిశ్రమల యజమానులు కోరారు. జిల్లా పర్యటనకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కొప్పర్తి పారిశ్రామికవాడలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిఐఐసి ద్వారా తాము భూములు కొనుగోలు చేసి నిబంధనల మేరకు పరిశ్రమలు నెలకొల్పి నడుపు తున్నామన్నారు. ఎపిఐఐసి వద్ద తాము తీసుకున్న భూమిలో 50 శాతానికి పైగా వినియోగించి అన్ని రకాల అనుమతులు పొందామన్నారు. ఈక్రమంలో ఎన్నో వ్యయప్రయా సల కోర్చి పరిశ్రమలను నడుపుతున్నామని, నిబంధనలను అనుసరించి తమకు సేల్ రిజిస్ట్రేషన్లు చేసి ఇవ్వాల్సిన అధికారులు ఇవ్వడం లేదని చెప్పారు. సూక్ష్మ పరిశ్రమలకు పిఎఫ్, ఇఎస్ఐలతో నిమిత్తం లేకుండా ఎపిఐఐసి సేల్ రిజిస్ట్రేషన్లు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొప్పర్తి, మైదుకూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులు పల్లేటి రమణారెడ్డి, మదన్‌కుమార్, కిశోర్‌బాబు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

నాణ్యతపై శ్రీజ డెయిరీ సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె

కురబలకోట మండలంలోని శ్రీజ మిల్క్ డెయిరీ బిఎంసియు సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకి, క్వాలిటీ కెమిస్టకి ఫుడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అవగాహన కార్యక్రమం గురించి క్వాలిటీ హెడ్ సంగయ్య శిక్షణ ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన అంశాలు ఆహార భద్రత నిర్వహణ, మంచి పరిశుభ్రత పద్ధతులను బిఎంసి సిబ్బందికి సిటిఎం డెయిరీలో అవగాహన కల్పించామని తెలిపారు. ఉత్పత్తుల భద్రత, నాణ్యతను నిర్ధారించే మార్గదర్శకాలను వివరించడం జరిగిందన్నారు. తర్వాత మంచి పరిశుభ్రత పద్ధతులను అదేవిధంగా ఆహార ప్రయోగశాల అధ్యయనాల భద్రత, సమగ్రతను ఇక్కడ ఉపదేశించడం జరిగిందన్నారు. వ్యక్తిగత శుభ్రతలో భాగంగా వారు వ్యక్తిగతంగాను, విధినిర్వహణకు సంబంధిత విషయాలను స్పష్టంగా చర్చించడం జరిగిందన్నారు. బిఎంసియులో శుభ్రపరచడం, పారిశుధ్య కార్యక్రమాల గురించి, పాల సేకరణ పద్ధతులు, పర్యావరణ పరిశుభ్రత గురించి తెలియపరిచారన్నారు. తదుపరి పాడి పరిశ్రమలో ఉషో?గ్రత నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత నిర్వహణ నియమాల గురించి కురబలకోట ఏరియా మేనేజర్ కృష్ణప్ప ఆధ్వర్యంలో జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రీజ డెయిరీ తిరుపతి హెచ్ ఆర్ రవి కుమార్ జోనల్ హెడ్ మధు సుడాన్ రావు, క్వాలిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు యుగంధర్, మేనేజర్‌లు నారాయణ రెడ్డి, ఎర్రిస్వామి,నరేష్ మహేష్ ఈశ్వరయ్య, డెయిరీ ఎపిఎం సుజాత ఏరియా సూపర్వైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

2కె25లో 'అన్నమాచార్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మదనపల్లిలోని మిట్స్ కళాశాలలో నిర్వహించిన వన్డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసిస్-టెరా 2కె25లో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రజెంటేషన్ విభాగాలలో బోయినపల్లిలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఇఇఇ విభాగానికి చెందిన బి.కీర్తి, ఎ.హర్షవీణలు తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ ఇ.సాయి బాబారెడ్డి, ప్రో ఛాన్సర్ సి.అభిషేక్ రెడ్డి, రిజిస్ట్రార్ ఎన్.మల్లిఖార్జునరావు, ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ, ఇఇఇ విభాగాధిపతి ఎం.పద్మ లలిత పేర్కొన్నారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినీలను గురువారం కళాశాలలో ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థుల కృషి, నైపుణ్యం మరియు పట్టుదలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని విద్యార్థుల భవిష్యత్తు, అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం



కేశాలు దానం చేసున్న తస్నీన్

కేన్సర్ రోగులకు కేశదానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేన్సర్ బాధితుల మోహల్లో చిరునవ్వు చిందించడానికి హెల్పింగ్ మైండ్స్ గొప్ప సంకల్పంతో తలపెట్టిన హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు, అమ్మాయిలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేస్తున్నారు. గురువారం మదనపల్లెకు చెందిన రియాజ్ అలీ, సల్మా దంపతుల కుమార్తె నైనా తస్నీన్ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి తమ కేశాలను దానం చేశారు. వీరికి ప్రశంస పత్రంతోపాటు పూలమొక్కలు బహుకరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ వయసులో చిన్న వారైనా సేవా గుణంలో గొప్ప మనసును చాటుకుంటూ చిన్నారులు, యువతులు కేశాలు దానం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇప్పటికే 71 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేసారని, రాష్ట్ర వ్యాప్తంగా కేన్సర్ బాధితులకు ఎవరికైనా విగ్గులు కావాలంటే తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కేశాలు దానం చేసిన నైనా తస్నీన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రోత్సహంతోనే కేశాలు దానం చేశానని చెప్పారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. తమ కుమార్తె దాతృత్వం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రష్మీక మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవ్వడం తనకు చాలా ఆనందంగా ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు భాధ్యత వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు చైతు, రష్మీక, చరణ్ పాల్గొన్నారు.

28 నుంచి ఉచిత వేసవి శిక్షణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్ 6, 2025 వరకు ప్రధాన శాఖ గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుండి 12 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, మానవతా విలువలు, యోగ, చిత్రలేఖనం తదితర అంశాలపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేసుకోకుండా తల్లితండ్రులు తమ పిల్లలను ప్రోత్సాహించి వేసవి శిక్షణ తరగతులకు పంపాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు గ్రంథాలయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్: సిఎం సహాయనిధి పేదలకు వరమని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. టి.అగ్రహారానికి చెందిన కదిరి మారయ్యకు సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ.1.51 లక్షల చెక్కును గురువారం యల్లటూరు భవన్‌లో శ్రీనివాసరాజు లబ్ధిదారుడికి అందజేశారు. తనకు ఆసరాగా, అండగా నిలిచిన యల్లటూరు శ్రీనివాసరాజును ఎన్నటికీ మరువనని, కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఈ సందరరేగా లబ్ధిదారుడు కొనియాడారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి, నాయకులు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివ ప్రసాద్, కోలాటం హరికృష్ణ, శివశంకర్ రాజు, రవికుమార్, నరసింహ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న యల్లటూరు శ్రీనివాసరాజు

'పది'లో ప్రతిభ చాటిన విద్యార్థులు


ఫలితాల్లో ఉత్తమ ప్రతిభకనబరచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మండల టాపర్‌గా ప్రేక్ష

- ఫలితాల్లో బాలికలదే పైచేయి

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రేక్ష మండలంలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఎంఇఒలు మునీంద్రనాయక్, రామచంద్రారెడ్డిలు తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరంలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా వారిలో 59 మంది విద్యార్థులు పాసై 92 శాతం సాధించినట్లు సుమిత్ర తెలిపారు.ఈ పాఠశాల చదువుతున్న ప్రేక్షకు 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని, నిరోషా 574 మార్కులు, అంజన 561మార్కులు సాధించినట్లు తెలిపారు.స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 38 మంది పరీక్షలకు హాజరుకాగా 35 మంది ఉత్తీర్ణులై 92 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.ఈ పాఠశాలలో జయంతి 516 మార్కులు సాధించినట్లు తెలిపారు. మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలల్లో 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో 63 మంది విద్యార్థులు పాసై 79% సాధించినట్లు ప్రిన్సిపాల్ మలం షావలి తెలిపారు. ఈ పాఠశాలలో బ్రహ్మాణి 542 మార్కులు, షమాల 542 మార్కులు, జస్వంత్ 532 మార్కులు సాధించినట్లు తెలిపారు. కలకడ బాలవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) లో నూరు మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 67 మంది ఉత్తీర్ణులై 67శాతం సాధించినట్లు ప్రధానోపా ధ్యాయురాలు సరస్వతి తెలిపారు. ఈ పాఠశాలలో సాజియా 556 మార్కులు, మౌలాలి 535 మార్కులు, రమ్య 529 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయు రాలు తెలిపారు. కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలలో జరిగిన 17 మంది విద్యార్థులు రాయిగా, 16 మంది పాసైనట్లు ప్రధానోపాధ్యాయులు మోడెమ్.చెంగల్ రాయుడు తెలిపారు. 542 మార్కులతో మునిగణేష్ పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో 23 మంది పరీక్షలు రాయగా ఎనిమిది మంది పాసై 3శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రధానోపా ధ్యాయురాలు కిరణ్మయి తెలిపారు. నడిమిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 23 మంది పరీక్షలకు హాజరుకగా 21 మంది పాసై 91% సాధించినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రెడ్డి శేఖర తెలిపారు.పాపిరెడ్డి గారిపల్లి ఉన్నత పాఠశాలలో 13 మంది పరీక్షకు హాజరుకాగా పదిమంది పాసై 77% సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శివకుమార్ తెలిపారు. ఎర్రయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలలో ఏడు మంది పరీక్షకు హాజరుకాగా 5 మంది ఉత్తీర్ణులై 71 శాతం సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తెలిపారు. కదిరాయి చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో 22 మంది పరీక్షకు హాజరుకాగా 12 మంది పాసై 54 శాతం సాధించినట్లు ప్రధానోపా ధ్యాయురాలు లత తెలిపారు. పరీక్షలలో బాలికలదే పైచేయిగా నిలిచిందని ఎంఇఒ మునీంద్ర నాయక్, రామచంద్రారెడ్డితెలిపారు.

ఉద్యమనేత ఇంట్లో వికసించిన విద్యాకుసుమం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్


తండ్రి శ్రీనివాసులుతో లహరి

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉద్యమ బాటలో నడుస్తున్న సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు ఇంట సరస్వతీ పుత్రిక పుట్టింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, నీలావతి దంపతుల రెండవ కుమార్తె లహరి స్థానిక నీరుగట్టువారిపల్లి లోని వివేకానంద మున్సిపల్ హై స్కూల్‌లో పది పరీక్షలు రాసింది. పరీక్ష ఫలితాలలో లహరి ప్రతిభ కనబర్చి 584 మార్కులు సాధించి సత్తా చాటింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన లహరిని సిపిఎం నాయకులతో పాటు, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు, పలు ప్రజా సం ఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో ఇంజినీరుగా సేవలందిస్తానని లహరి చెబుతోంది.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యతో పాటు విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ తోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని రాజు హై స్కూల్ సీఈవో జి.రఘురామరాజు, ప్రిన్సిపల్ వి.మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. స్థానిక రాజు హైస్కూల్లో గురువారం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు విచ్చేశారు. వారికి ముందుగా పాఠశాల తరపున బహు మతులు అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ విద్యార్థుల ఉన్నతిలో అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయ బృందం బాధ్యత గణనీ యమని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు చేసే ప్రయత్నంలో విద్యార్థులు, తల్లిదం డ్రులు భాగస్వామ్యం అయితే వారికి ఎదురు ఉండదన్నారు. ప్రతి విద్యార్థి తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాం శాలను అత్యంత శ్రద్ధతో అలకించడమే వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రథమ సోపానమన్నారు. తమ పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించ డానికి విద్యార్థులు, తల్లిదండ్రులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం కూడా సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ క్రియాశీలకం అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, మారప్ప, గాయత్రి, నాగభూషణం, సరస్వతి, లోకేశ్వరి, గౌతమి, రాజేష్, శ్రీనాథ్, నౌరిన్, మమత, తదితరులు పాల్గొన్నారు. **వీరబల్లి :**జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ ఎంపిడిఒ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు.మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, నీట సరఫరా, అంగన్వాడీలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు, ఎపిఒ ఖాదరవల్లి, పరిపాలన అధికారి బసిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు . **కలికిరి:** ఎంపిడిఒ, కలికిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఎల్లయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల నివేదిక, చేపట్టబోవు పనుల ప్రణాళిక గురించి అధికారులు చర్చించారు. ఈ గ్రామ సభకు, ఎంపిడిఒ పి.భానుమూర్తి రావు, ఇఒపిఆర్‌డి, అర్‌డిఎం మహమ్మద్ రియజుద్దిన్, ఎఒ జె.సురేంద్రబాబు. ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ఇఒ జి.అశోక్ సిబ్బంది పలు సూచనలు చేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇఒజిఎస్ సిబ్బంది హాజరు అయ్యారు. కార్యక్రమంలో మహిళ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలంలోని దేవలంపల్లి, జాంద్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆవలకుంట కిషోర్ బాబు 579/600 ద్వితీయ స్థానంలో నిలిచారు. జాంద్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సి.తనీష్ కుమార్ 575/600, తృతీయ స్థానంలో నిలిచారు. విశ్వ భారతి హై స్కూల్ విద్యార్థిని ఎస్.అరిహియ 583/600 మండల స్థాయిలో ప్రభుత్వ స్థానంలో నిలిచారు. ఎంఇఒ చక్రేనాయక్ ఎంఆర్‌సి భవన్‌లో విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని పై స్థాయికి రావాలని కోరారు. **నందలూరు :** ప్రభుత్వం బుధ వారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మండ లంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు.పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తురక మణిదీప్ 589 మార్కులతో మండల టాపర్ గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన షణ్ముఖ శ్రీనివాస్ 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినిలు కె.వెంకట శైలజ 579, పి.కాశీవిశాలాక్షి 577, బి.ప్రణవి 574 మార్కులు సాధించారు. 74 మంది పరీక్షలకు హాజరవ్వగా 71 మంది ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారు.100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపల్ నాగేశ్వరి, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 422 మంది విద్యార్థులు పాసై 74.69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. **తంబళ్లపల్లి :** మండలంలో బుధవారం విడుదలైన పరీక్షా ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు 96శాతం, ఫలితాలతో మొదటి స్థానం, కెజిబివి 95శాతం శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఎంఇఒలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు తెలిపారు. మోడల్ స్కూల్లో 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 69 మంది ఉత్తీర్ణత సాధించి 96శాతం ఫలితాలు దక్కించుకున్నారు. నవీన్ కుమార్‌రెడ్డి 589 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచాడు. వాహిత్ 575 మార్కులతో రెండవ స్థానం దక్కించుకున్నాడు. పల్లవి 573 మార్కులతో మూడో స్థానం దక్కించుకున్నట్లు ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ తెలిపారు. కేజీబీవీ లో 35 మంది విద్యార్థులకు గాను 33 మంది పాసయ్యి 95శాతం ఫలితాలు దక్కించు కున్నారు. దీక్షిత 551 మార్కులు, తేజస్విని 536 మార్కు లు, రమ్యశ్రీ 535 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీమతి తెలిపారు. **మదనపల్లె అర్బన్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లె ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 125 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90 మంది విద్యార్థులు పాసై 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగులో 96.8శాతం, హిందీలో 99.2శాతం, ఇంగ్లీషులో 93.6శాతం, గణితంలో 72శాతం, సైన్స్‌లో 89.6శాతం, సోషల్ స్టడీస్ లో 94.4 శాతం ఉత్తీర్ణతతో మార్కులు సాధించారు. వీరిలో గాయత్రి 566 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, అర్షియా 564, దివ్య 552 మార్కులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధా నోపా ధ్యాయులు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. **గాలివీడు:** మండలంలోని నూలివీడు ఉన్నత పాఠశాల పదో తరగతి పబ్లిక్‌లో పాఠశాలలో యం. మీనాక్షి 582 మార్కులతో మండల ఫస్ట్ వచ్చినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మోడెం. శ్రీనివాసులు తెలిపారు. కె.సాని యా 568, జె.విద్య 558, ఎం.మమత 551, జి. శ్రీ వైష్ణవి 549 టి.భారతి, 535 టి.మీనా, 501 మార్కులు సాధించారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో 538 మార్కులతో ఫస్ట్ క్లాస్ ప్రజాశక్తి గాలివీడు స్థానిక ఉర్దూ ఉన్నత పాఠ శాలలో మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పాఠశాలలో 538 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో వచ్చినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ మహమ్మద్‌భాషా పేర్కొన్నారు. షేక్. తస్లీమ్ 538 మార్కులు షేక్ .సార 513, షేక్.నౌపియ థర్డ్ క్లాస్ 492 మార్కులు వచినట్లు ఆయన పేర్కొన్నారు.

రామాపురంలో 70 శాతం ఉత్తీర్ణత

రామాపురం : మండలంలో ఎస్ఎస్‌సి 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ రామకృష్ణుడు తెలిపారు. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో నాలుగు ప్రయివేట్ పాఠశాలల నుంచి ఎస్ఎస్ సి పరీక్షలు విద్యార్థులు విద్యార్థులు హాజరు కాగా శ్రీవెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థి ఎం.కౌశిక్ కుమార్ రెడ్డి591/600 మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అదే పాఠశాల నుంచి ఎస్ మస్తాన్557/600 ద్వితీయ స్థానంలో సాధించాడు. ఆదర్శ పాఠశాల విద్యార్థిని వెంకటేశ్వర 550/600, నాగేంద్ర 537/600, కస్తూరిబా పాఠశాల విద్యార్థిని కె.ఆశ 549/600, ధనశ్రీ 495/600, శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ప్రవీణాయరెడ్డి 533/600 , దిరాజ్ 527/600, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి తరుణ్‌కుమార్ 516/600, ఎం.జయనంద 467/600, నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల (తెలుగు) వెంకట మహేశ్వరి 515/600, వసుంధర 506/600 మార్కులు సాధించారు.

పది ఫలితాల్లో ప్రతిభ చూపిన సంయుక్త

- అభినందించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి -బి.కొత్తకోట

పదవ తరగతి ఫలితాలలో స్థానిక వైసిపి నాయకుడు సిఆర్. చిన్నికృష్ణ కుమార్తె సి.ఆర్.సంయుక్త పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 582 మార్కులు


సంయుక్తను తీపి తినిపిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

సాధించింది. గురువారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి బి.కొత్తకోట పర్యటనలో భాగంగా సంయుక్తను కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సి.ఆర్ చిన్నికృష్ణ మాట్లాడుతూ నా కూతురు చిన్నతనం నుండి చదువులపై ఎంతో ఆసక్తి చూపేదని, తాము ఎంతగానో ప్రోత్సహిం చామని తెలిపారు. పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యేతో పాటు ప్రముఖులు సంయుక్తకు శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్నీ ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, మాజీ పట్టణ అధ్యక్షుడు జాఫర్‌బాషా, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని ద్రోణా చార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు, గ్రాండ్ మాస్టర్ బి.సునీల్, ఉపాధ్య క్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్షలలో 511 మార్కులు సాధించిన బాలిపోగు విష్ణువర్ధన్, 500 మార్కులు సాధించిన రైన్ బో స్కూల్ విద్యార్థి చౌడవరం చరణ్ లను గురువారం స్థానిక ద్రోణా చార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జిఎంసి క్లబ్‌లో శాలు వాలతో ఘనంగా సన్మానించి బహు మతులు అందిం చారు. కార్యక్రమంలో అకాడమీ క్రీడాకారులు పాల్గొన్నారు.

సత్తాచాటిన 'సాయివిద్యానికేతన్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి - 2025 ఫలితాల్లో నీరుగట్టు వారిపల్లెలో గల సాయి విద్యానికేతన్ హైస్కూల్ విద్యా ర్థులు ప్రభంజనం సృష్టించారు. పి.కీర్తిశ్రీ 586, ఆర్.మేఘన 571, కే.నవ్యభారతి 570, బి.నవ్యశ్రీ 568 మార్కులు సాధించి సత్తాచాటారు.మొత్తం 14 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. ఈ సంద ర్భంగా ఆనంద నిలయంలోని వయోవృద్ధులకు కరస్పాండెంట్ శ్రీనివాసరావు ఆదర్యంలో అన్న వితరణ చేశారు. అనంద నిలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్న సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావుకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంస్థ నిర్వాహకులు డాక్టర్‌స్వాతి, చక్రపాణి కృతజ్ఞతలు తెలిపారు.

వివేకానంద విద్యార్థుల విజయ పరంపర

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని నీరుగట్టువారిపల్లిలోని వివేకా నంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఈ ఏడాది కూడా పదో తరగతి పరీక్షల్లో విజయ పరంపర కొనసాగించారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాలలో 252 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 195 మంది విద్యార్థులు పాసై 77శాతం ఉత్తీర్ణత సాధించారు. ధనుశ్రీ 591 మార్కులతో సత్తా చాటగా, తేజశ్రీ 587, లహరి 584 మార్కులు సాధించారు. 59 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి ప్రభం జనం సృష్టించారు. వీరిని కళాశాల ప్రధానో పాధ్యాయులు రాజేంద్రబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్


సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

పదో తరగతి పరీక్ష ఫలితాలలో భాష్యం విద్యా ర్థులు ప్రతిభ చాటారు. పాఠశాలలో 85 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 84 మంది విద్యార్థులు మంచి మార్కులతో పాసయ్యారు. 593 మార్కులతో యజ్ఞప్రియ సత్తా చాటగా, 590 మార్కులతో మోక్షిత్, హాసినిలు ప్రతిభ చూపారు. 50 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు.

'జ్ఞానోదయ' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని జ్ఞానోదయ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 99 మంది విద్యార్థులు పాసయ్యారు. వీరిలో సమ్రీన్ ఫర్హా 592 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, ఇయాద్ 586, మహమ్మద్ 580 మార్కులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. 23 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కామకోటి ప్రసాదరావు, డైరెక్టర్ జోళపాలెం భవాని ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

తిరుగులేని 'రాజు' విద్యార్థులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాజు స్కూల్ ప్రభంజనం సృష్టించింది. 596 మార్కులు సాధించి ఐ.రెడ్డి రాహిత్య జిల్లా, మండల స్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచింది. అలాగే టి.నాగ కార్తీక్ 595, జి.నిహారిక 595, పి.సాహితీ ప్రియ 594, ఎం.రామ్‌చరణ్ 593, యు.లక్ష్మి 593, వి. వి. సాయి ప్రసాద్ 592, సి.కావ్య 591, ఎం.రమ్య సాయి 590 మార్పులు సాధించారని సిఇఒ రఘునాథరాజు తెలిపారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సిఇఒ రఘునాథరాజు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్తమ ప్రతిభ కనబరచిన 'సత్యసాయి' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లె పట్టణం, ప్రశాంత్ నగర్ నందు ఉన్న సత్యసాయి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. లోహిత్ రెడ్డి 578 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, సౌరిష్ 558, నవీన్ 544, ఊహ 536, భువనశ్రీ 530, అక్షిత్ 504 మార్కులతో సత్తా చాటారు. కరస్పాండెంట్ వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు.

అబ్బుర పరిచిన 'అభ్యుదయ' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లె పట్టణానికి చెందిన అభ్యుదయ పాఠశాల విద్యార్థులు అబ్బుర పరిచారు. ఉత్తమ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 48 మంది పాసయ్యారు. వీరిలో 591 మార్కులతో జోసఫ్ అగ్ర భాగాన నిలువగా , కావ్యశ్రీ 589, సాయి గిరిధర్ 571, చందన 567, సాయి ఈశ్వర్ 555 మార్కులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. 23 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. విద్యార్థు లను కళాశాల కరస్పాం డెంట్ ప్రసాద్ అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు.

శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని ఎజిఎం రమణయ్య, ప్రిన్సిబీల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిత రాయల్ 600/595, దివ్యశ్రీ 600/592, సాయి శంకర్ 600/591, కుమార్ 600/590, రక్షిత 600/589 మార్కులు సాధిం చారన్నారు. వీరితోపాటు పలువురు విద్యార్థులకు 600/550 పైగా గరిష్ట మార్కులు వచ్చాయన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన కె.లాస్య

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలానికి చెందిన కొమ్మేపల్లి లాస్య 595/600 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించింది. మండ లంలోని అగ్రహారం పంచాయతీ పూల వాండ్లపల్లికు చెందిన కే.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కే.లక్ష్మీ ప్రసన్న దంప తుల కుమార్తె కొమ్మేపల్లి లాస్య మదనపల్లి మల్లికా ర్జున సర్కిల్లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్-1 బ్రాంచ్‌లో విద్యను అభ్యసిస్తోంది. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తన ప్రతిభను చాటుతూ 595/600 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించి అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమారి ఉత్తమ మార్కుల సాధించిన కే.లాస్య ను వారి తల్లిదండ్రులను పాఠశాలలో ఘనంగా సత్కరించారు.


లాస్యను సన్మానిస్తున్న ప్రిన్సిపల్

సత్తాచాటిన నల్లతిమ్మాయపల్లి విద్యార్థులు

నందలూరు : మండలంలోని నల్లతిమ్మాయపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అద్భుత ఫలితాలు కనబరిచారు. బి.పెంచలయ్య అనే విద్యార్థి 564అర్కులతో మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. పొన్నాల మౌనిక 500, శ్రావణి 488, భావన 464 ం సుబ్రమణ్యం 427 మార్కులతో సాధించి మంచి ప్రతిభ కనబరిచారని హెచ్ఎం రమణమ్మ తెలిపారు. మిగత విద్యార్థులు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. సత్తా చాటిన విద్యార్థులను హెచ్ ఎంతో పాటు గణిత ఉపాధ్యాయులు యం.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని పేర్కొన్నారు.


అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మన్నూరు గంగమ్మ సన్నిధిలో 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : నారదాసు మధు, టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు జిల్లా టిడిపి అధ్యక్షులు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గురువారం మన్నూరు గంగమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరస య్యనాయుడు, కమ్మ సంఘం అధ్యక్షులు శివనారాయణ చౌదరి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గుర్రంకొండ : స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రీడో స్వచ్ఛంద సేవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ తిరుపతిలోని అరవింద్ కంటి ఆస్పత్రి వారిచే డాక్టర్ ప్రియాంక వారి బృందం ఏర్పాటుచేసిన శిబిర మునకు 130 మంది హాజరు అయ్యారని, 47మంది ఆపరేషన్ కోసం ఎంపిక య్యారని తెలిపారు. వారికి తిరుపతికిలో ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బెల్లం విక్రయాలు

ప్రజాశక్తి-కలకడ : ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణం మేరకే బెల్లం విక్రయాలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి మధుసూదన్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన కలకడలో కిరాణా షాపులను సిబ్బందిచే తనిఖీ చేశారు. నాటుసారా తయారీకి ఉపయో గించే నల్ల, తెల్ల బెల్లం అమ్మకాలకు సంబంధించి వివరాలను సేకరించారు.. సదరు మండల కేంద్రమైన కలకడలో తహసీన్‌బాషా, సయ్యద్ సాహెబ్, జాహెద్ హుస్సేన్. రహమతుల్లా కిరాణా దుకాణాలు, గోడౌన్లను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూప రింటెండెంట్ ఎఇ ఎస్.జోగేంద్ర, సిఐ ఎల్లయ్య, ఎస్ఐ శశిధర్ పాల్గొన్నారు.

పొలం దారి సమస్య పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని రాచపల్లి గ్రామం లో ఎద్దుల మల్లయ్య పొలానికి దారి సమ స్య పరిష్కారం చూపని అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఎ. రామాంజులు రైతులతో కలసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాచపల్లి గ్రామం సర్వే నంబర్ 19/10లో ఎద్దుల మల్లయ్య మరి కొంతమంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండగా రోడ్డుకు మొదటి వరుసలో ఉన్న జబ్బార్‌బాషాకు చెందిన డికెటి భూమి గుండా దారి ఉండేదని, ఆ దారిలో నుండే ఇతర రైతులు తమ పొలాలకు వెళ్తుండేవారని తెలిపారు. జబ్బార్ బాషా డికెటి భూమిని కొనుగోలు చేసిన పుల్లగూర రవిశంకర్ చుట్టూ పెన్సింగ్ వేసి రైతులకు దారి లేకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు అనేక పర్యాయాలు రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని తెలిపారు. డికెటి భూమి కొనడం నేరమని, ఉద్దేశ్యపూ ర్వకుం డా దారి ఇవ్వకుండా పెన్సింగ్ వేసిన రవి కుమార్ పట్ల విఆర్ఒ, సర్వేయర్ తూ తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, రైతులకు దారి చూపడం లేదన్నారు. వారి మీద సమగ్ర విచారణ జరపి చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన లు చేసామని తెలిపారు. కార్యక్రమం లో సిపిఎం శాఖ కార్యదర్శి కె.నాగబసి రెడ్డి, ఈశ్వర య్య, రైతులు నాగరాజు, మల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.

రూ.3.50 కోట్లతో సబ్‌స్టేషన్‌కు భూమిపూజ

ప్రజాశక్తి-చిట్వేలి : మండల పరిధిలోని కె.కందులవారిపల్లిలో రూ.3.50కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సబ్ స్టేషన్‌కు గురువారం కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతోనే గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ టిడిపి అధ్యక్షుడు ఏదోటి రాజశేఖర్ నాయుడు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి సబ్ స్టేషన్ మా కల అని, మాజీ ఎంపిపి గుండయ్య నాయుడు కోరిక సహకారం అయిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలు రామాంజుల నాయుడు, కట్ట బాలాజీ, ముక్కా వరలక్ష్మి సర్పంచ్ గుత్తి నరసింహ, సాయి వికాస్‌రెడ్డి, కాకర్ల నాగార్జున నాయు డు, నరసింహనాయుడు, కిష్టయ్య యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, రవి, విద్యుత్ శాఖ ఎఇ చలపతి పాల్గొన్నారు.

పథకాల అమలులో చేతులెత్తేసిన కూటమి సర్కార్ :ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట : సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి సర్కార్ చేతులెత్తేసిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఆయన విస్తృతంగా పర్య టించారు. పలువురు నాయకులు, కార్యకర్తలను కలిసి వారి యోగక్షేమాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రజలను మోసం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, 2029లో జరగబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.పట్టణంలోని కంచి కోదండ, మాజీ పట్టణ అధ్యక్షుడు కనకంటి రాజన్న, జాఫర్ బాషా, నాయకులు,కార్యకర్తలు ఎమ్మె ల్యేని కలిశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, గుడిపల్లిసర్పంచ్ రఘు, కళ్యాణ్ కుమార్‌రెడ్డి, మాలిక్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ములకలచెరువు: మండల కేంద్రం ములకలచెరువు టిడిపి కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అన్నారు. మండలంలోని సోంపల్లి-2 చెందిన బాలుడు బత్తుల మనోజ్‌కి రూ.13వేలు, బి.కొత్తకోట మండలం భేరంగికి చెందిన ఎస్ అక్షయ అనారోగ్యంతో మృతిచెందగా రూ.76,667లు,ములకలచెరువు మండలం వేపూరికోటకు చెందిన మనకు మటుకు వేమనారాయణ రూ.47541లు, సోంపల్లి -2 కి చెందిన దాశెట్టి వెంకటరమణ రూ.68,98లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బయ్యప్పగారిపల్లి చెందిన ఉలవల రంగారెడ్డికి రూ.88,761 సహా యనిధి చెక్కులు వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు.

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల గలవాయిపలిలో గురువారం ఉపాధ్యాయుడు రమణ, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ చక్రధర్‌రాజు మాట్లాడారు. పాఠశాల అభివృద్ధిలో దాతలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధ్యా యులు మల్లికార్జున, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నందలూరు : మండలంలోని ఎర్రచెరువుపల్లి గత ఏడాది జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎఎస్‌పి మనోజ్ రామ్నాథ్‌హెగ్డే పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి వెంకటరెడ్డి, అదే గ్రామానికి చెందిన నాగ ప్రతాపరెడ్డి ల మధ్య కోడిపుంజు విషయమై 2024, జూలై 27న గొడవ జరిగిందని, సత్తుపల్లి వెంకటరెడ్డి నిందితుడికి అసభ్యకరంగా దూషించగా అతని ఇంటిలోనికి తీసుకుని వెళ్లి మచ్చు కత్తితో అతని తల మీద నరకగా వెంకటరెడ్డి మరుసటి రోజు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని అన్నారు. నిందితుడ అప్పటినుండి పరారీ కాగా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి సూచనలు మేరకు రాజంపేట ఎఎస్‌పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఆధ్వర్యంలో నిందితుడి గురించి రాబడిన సమాచారం మేరకు రాజంపేట రూరల్ సిఐ బి.వి.రమణ, నందలూరు సిబ్బందితో నాగిరెడ్డిపల్లి గ్రామంలోని పాత ఆర్ అండ్ బి బంగ్లా దగ్గం నిందితుడు నాగ ప్రతాపరెడ్డి ని అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన మచ్చు కత్తిని స్వాధీనపరచుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసిన రాజంపేట రూరల్ సిఐ బివి రమణ, నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎఎస్‌పి అభినందించారు.